క్లుప్తంగా

బీఎల్‌వోలే కీలకం



ధర్పల్లి: ఎన్నికల నిర్వహణలో బీఎల్‌వోలే కీలకమని నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్ అన్నారు. ధర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బీఎల్‌వోలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శాంత , అధికారులు పాల్గొన్నారు.

మెగ్యా నాయక్ తండా యువకుడికి డాక్టరేట్

ఇందల్వాయి: మండలంలోని మెగ్యా నాయక్ తండా గ్రామానికి చెందిన ఘటోత్ రమేశ్ అనే యువకుడికి ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ వచ్చిందని తండావాసులు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో చరిత్ర విభాగంలో గిరిజన తెగల సామాజిక ఆర్థిక అభివృద్ధి అనే అంశంపై ప్రొఫెసర్ ఎస్. అంజయ్య పర్యవేక్షణలో పీహెచ్‌డీపూర్తి చేసినందుకు గాను రమేశ్‌కు ఈ గౌరవం దక్కింది. రమేశ్‌కు డాక్టరేట్ రావడంపై బుధవారం తండావాసులు అభినందనలు తెలిపి సన్మానించారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

సిరికొండ: సిరికొండ పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్సై రామకృష్ణను కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి ఎస్సైని సన్మానించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి, డీసీసీ కార్యదర్శులు ఎర్రన్న, చందర్‌నాయక్, బాకారం సంతోష్, జయరాంజాదవ్, ఆసిఫ్, రవినాయక్, జీవన్‌నాయక్, సంతోష్‌నాయక్, బడాల మహిపాల్, రాము తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం రోడ్డు భద్రతపై విద్యార్థులకు ఎస్సై మాలిక్ రహమాన్ అవగాహన కల్పించారు. పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో సామాజిక అంశాలపై నాటికలు, పాటల రూపంలో వివరించారు. పాఠశాల హెచ్ఎం లింగన్న, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు గోపి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

భద్రాచలం ఈవోపై దాడి అమానుషం



నిజామాబాద్ రూరల్: భద్రాచలం ఈవోపై దాడి అమానుషమని ఉమ్మడి జిల్లాల ఆలయ కార్యనిర్వహణ అధికారులు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నీలకంఠేశ్వరాలయ ఆవరణలో పురోహితులతో కలిసి వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భద్రాచలం ఆలయ భూముల్లో అక్రమ కట్టడాలు నిర్మిస్తుండగా ఆపేందుకు వెళ్లినందుకు దాడి చేయడం సరికాదన్నారు. వెంటనే సంబంధిత మంత్రి కొండా సురేఖ స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఆలయ పురోహితులు, కార్యనిర్వహణ అధికారులపై దాడిచేసిన వారికి కఠిన శిక్ష విధించేవిధంగా చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఆలయ కార్యనిర్వహణ అధికారులు, పురోహితులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,900	వెండి(కిలో)	1,11,200
22 క్యారెట్స్	90,372	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	50	80	దోసకాయ	15	30
దొండకాయ	30	60	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	80	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	50	80
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	35	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	45	75
పుదీనా	60	90	గోరుచిక్కుడు	30	60
క్యాప్సికం	50	90			

-సుభాష్‌నగర్

మొక్కలు నాటి సంరక్షించాలి

- మొక్కలపెంపకంతో మానవ మనుగడ
- వనమహోత్సవంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



సీఎంసీ ఆవరణలో మొక్క నాటిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్)/ఇందల్వాయి/నిజామాబాద్ రూరల్ : మొక్కలు నాటి సంరక్షించడం మనం బాధ్యతగా తీసుకోవాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. బుధవారం డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి శివారులోని సీఎంసీ ఆవరణలో చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్‌తో కలిసి ఎమ్మెల్యే భూపతిరెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొక్కలపెంపకంతో మానవ మనుగడ అని పేర్కొన్నారు. భావి తరాలకు పచ్చదనం అందించాలంటే మొక్కల్ని నాటాలన్నారు. జిల్లాలో 51లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. కేసీఆర్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాపాడుతోందని ఎమ్మెల్యే ఆరోపించారు. అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. మొక్కలు విరివిగా నాటాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వన మహోత్సవం చేపట్టిందన్నారు. అలాగే ఇందల్వాయి మండలం తిర్మన్‌పల్లి ఫారెస్ట్ సెంట్రల్ నర్సరీలో ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మొక్కలు నాటారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం క్రిస్టియన్ మైనార్టీ శా ఖ ద్వారా మంజూరైన ఏడు కుట్టు మిషన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎఫ్‌వో బోగ నిఖిత, ఎఫ్ఆర్వో రవిమోహన్‌బట్, ఆర్డీవో రాజేంద్రకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, మండల ప్రత్యేకాధికారి యోహన్, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ సాయారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, నర్సయ్య, ఇమ్మడి గోపి, నాయకులు కార్యకర్తలు, సీఎంసీ మెడికల్ కాలేజ్ ప్రతినిధులు, విద్యార్థులు, జక్రాన్‌పల్లి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, క్రిస్టియన్ మైనారిటీశాఖ అధికారులు ఉన్నారు.

వర్షాలు సమృద్ధిగా కురవాలంటే మొక్కలు నాటాలి



ముదక్‌పల్లి ప్రైమరీ స్కూల్‌లో మొక్కలు నాటుతున్న హెచ్ఎం, విద్యార్థులు

మోపాల్: విద్యార్థులు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని కాపాడాలని హెచ్ఎం దేవిక సూచించారు. బుధవారం మండలంలోని ముదక్‌పల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలోభాగంగా మొక్కలు నాటారు. నాటిన మొక్కలకు విద్యార్థులు తమ తల్లి పేర్లు పెట్టారు. ఈసందర్భంగా దేవిక మాట్లాడుతూ వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురవాలంటే మొక్కలు నాటాలన్నారు. పెంచాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోత్స్న, భారతి, ప్రేమ్‌లాల్, పుష్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పాక్షికం

- జిల్లాలో ధర్నాలు, ఆందోళనలు, మానవహారం, బైక్‌ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించిన వామపక్షాలు
- మధ్యాహ్నం నుంచి యథావిధిగా కార్యక్రమాలు



నగరంలో ధర్నాలో మాట్లాడుతున్న సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు

నిజామాబాద్ సిటీ/జక్రాన్‌పల్లి/సిరికొండ/డిచ్‌పల్లి : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మె జిల్లాలో పాక్షికంగా విజయవంతమైంది. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సమ్మె ప్రభావం కనిపించింది. పలు విభాగాల్లో పనిచేసే కార్మికులు విధులకు హాజరుకాలేదు. మున్సిపల్ కార్మికులు ఉదయం నుంచి 10 గంటల వరకు విధులు నిర్వహించారు. కూరగాయలు విక్రయించే వర్తకులు, గంజ్ మూసివేశారు.

కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి: సీపీఎం డిమాండ్

కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని నాయకులు డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మిక సంఘాల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియం వద్ద సభ నిర్వహించారు.సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఐద్వా నిజామాబాద్ జిల్లా కమిటీ కార్యదర్శి సుజాత ర్యాలీ నిర్వహించారు.సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర కన్వీనర్ వి.ప్రభాకర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని ఐటీఐ నుంచి గాంధీచౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.బీఎల్‌టీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.మున్సిపల్ కార్పొరేషన్ నుండి జిల్లా కోర్టు మీదుగా రాజీవ్ గాంధీ ఆడిటోరియం రైల్వే స్టేషన్ నుంచి ప్రదర్శన నిర్వహించి ధర్నా చౌక్ లో మానవహారం నిర్వహించారు. జక్రాన్‌పల్లి మండల పరిషత్తు కార్యాలయం ఎదురుగా బీడీ కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యశివాజీ మాట్లాడారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ వద్ద ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జేపీ గంగాధర్ మాట్లాడారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సమ్మెలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి రెండో ఏఎన్ఎంలు నిరసన తెలిపారు.



ఐద్వా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



సిరికొండలో నిరసనలో పాల్గొన్న ఏఎన్ఎంలు



నిరసన తెలుపుతున్న పెన్షనర్లు, ఉద్యోగులు



ర్యాలీ నిర్వహిస్తున్న బీఎల్‌టీయూ నాయకులు



జక్రాన్‌పల్లిలో ధర్నా చేస్తున్న బీడీ కార్మికులు



డిచ్‌పల్లిలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ..

గుంతలమయంగా కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు



ఆర్‌వోబీ వద్ద ప్రమాదకరంగా ఉన్న వంతెన

- కానరాని విద్యుత్ దీపాలు
- రాత్రివేళ ప్రయాణికులకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



కంఠేశ్వర్ బైపాస్ రోడ్డుపై ఏర్పడిన గుంతలు

నిజామాబాద్ రూరల్: నగర శివారులోని కంఠేశ్వర్ రోడ్డు గుండా ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రోడ్డుపై అక్కడ ఉన్న గుంతలతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై విద్యుత్ దీపాలు లేకపోవడంతో రాత్రివేళలో వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. అధికారులు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఆర్వోబీ వద్ద పనులు కొనసాగుతుండగా, ప్రమాదకర వంతెనతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి బైపాస్ వంతెన వద్ద సెంటర్ లైటింగ్ ను ఏర్పాటు చేయాలని, గుంతలను పూడ్చాలని వాహనదారులను అధికారులు కోరుతున్నారు.



పాఠశాలపై చర్యలు తీసుకోవాలని వినతి



కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రశాంత్‌కు వినతిపత్రం ఇస్తున్న టీజీవీపీ నాయకులు

నిజామాబాద్‌అర్బన్ : పాఠశాలలో ఎటువంటి వ్యాపారులు చేయొద్దని డీఈవో ఆదేశాలు ఉన్నప్పటికీ పాటించని ఓపాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టీజీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రశాంత్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా టీజీవీపీ నగర అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వినయ్, కార్యకర్తలు ధర్మేందర్, మహేష్, సిద్దు , తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన



చెత్త సేకరణను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఎంహెచ్‌వో

నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను డిప్యూటీ కమిషనర్, ఇన్‌చార్జి ఎంహెచ్‌వో ఎం.రవిబాబు పరిశీలించారు. బుధవారం జోన్ 4ఏ పరిధిలోని పలు కాలనీలను క్షేత్రస్థాయిలో తిరిగారు. ఆడివిజన్‌లో జరుగుతున్న పారిశుద్య పనులు, 100 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులను స్థానిక ఎస్ఐ షాదుల్లాతో కలిసి పర్యవేక్షించారు. రోడ్లకు ఇరువైపులా ఎక్కడా పిచ్చిమొక్కలు ఉండకుండా చూడాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు.

ఎమ్మార్పీఎస్ జెండా గద్దె కూల్చివేతపై చర్యలు తీసుకోవాలని వినతి

నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలోని కంఠేశ్వర్‌బైపాస్ సమీపంలోని ఎమ్మార్పీఎస్ పార్టీ జెండా దిమ్మెను కూల్చివేశారని కార్యకర్తలు ఆందోళనకు దిగారు. బుధవారం సాయంత్రం పెద్దసంఖ్యలో కార్యకర్తలు వచ్చి నినాదాలు చేశారు. మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్‌ను కలిసి దిమ్మె కూల్చివేసినవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కమిషనర్‌ను కలిసినవారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు సుజాత సూర్యవంశి, కుడాల స్వామి మాదిగ, ఇరుగు పైడి మాదిగ, ప్రమోద్ మాదిగ, సరికేల పోశెట్టి మాదిగ తదితరలున్నారు.

నేటి చిత్రం



దాక్టర్స్ కాలనీలోని మున్సిపల్ పార్క్‌లో నిలిచిన నీరు

మురికి గుంతలా మారిన పార్కు

నగరంలోని 41వ డివిజన్ డాక్టర్స్ కాలనీలో ఉన్న మున్సిపాలిటీ పార్క్ మురికికూపంలా మారింది. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో చుట్టుపక్కల ఇళ్ల నుంచి వచ్చే మురికినీరు, వర్షపునీరు పార్కులో చేరుతుంది. దీంతో నీరు నిలిచి ఉండటంతో దుర్వాసన రావడంతోపాటు దోమలు వృద్ధి చెందుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పార్క్‌ను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్–నిజామాబాద్

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

నిజామాబాద్ అర్బన్ - 95531 30597 | నిజామాబాద్ రూరల్ - 97053 46541

రెండు సార్లు దంతాలు శుభ్రం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ క్రిస్టినా

డిచ్‌పల్లి: ప్రతి ఒక్కరూ రోజుకు రెండు సార్లు ఉదయం లేవగానే, రాత్రి భోజనం చేసిన కొద్దిసేపటి తర్వాత దంతాలను శుభ్రం చేసుకోవాలని ఇందల్వాయి పీహెచ్‌సీ డాక్టర్ క్రిస్టినా సూచించారు. బుధవారం డిచ్‌పల్లి మండలం రాంపూర్ మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రిస్టినా మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలని, సరైన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి రోజు శుభ్రంగా స్నానం చేయాలని ఉతికిన శుభ్రమైన దుస్తులు ధరించాలని సూచించారు.ఆహారం తీసుకునే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ గౌడ్, మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, మానిక, ఎంఎల్‌హెచ్‌పీ లు మల్లేహ సుల్తానా, కీర్తన, ఆరోగ్య కార్యకర్తలు సుజాత, స్వర్ణ, ఆశా కార్యకర్తలు లలిత, స్వర్ణలత, మమత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్ల స్వచ్ఛభారత్



ఎన్ఎస్ఎస్ వలంటీర్లను అభినందిస్తున్న వీసీ ప్రొఫెసర్ యాదగిరిరావు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కే.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్-1 యూనిట్ -4 వలంటీర్లు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. క్యాంపస్‌లోని క్రీడా మైదానంలో పెరిగిన పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించి శుభ్రం చేశారు. వలంటర్లను వీసీ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు స్రవంతి, స్వప్న, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల గొంతుక ఏబీవీపీ



ర్యాలీగా వస్తున్న ఏబీవీపీ నాయకులు



మాట్లాడుతున్న ఝాన్సీ

నిజామాబాద్‌అర్బన్: ఏబీవీపీ పేద విద్యార్థుల గొంతుక అని ఏబీవీపీ నేషనల్ వర్కింగ్ కమిటీ మెంబర్ చింతకాయల ఝాన్సీ అన్నారు. బుధవారం ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ చౌరస్తా నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం ఇందూర్ విభాగం కన్వీనర్ శిఖర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అనేక పోరాటాలు చేసిందన్నారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ, నగర అధ్యక్షులు వెంకటకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ సునీల్, జోనల్ ఇన్‌చార్జి దుర్గాదాస్ శ్రీకాంత్,ప్రేమ్, సన్నీ, మహేష్, లక్కీ రంజిత్, నవీన్, మున్నా తదితరులు పాల్గొన్నారు.